క్లుప్తంగా

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

ప్రొద్దుటూరు కల్చరల్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఎమ్మెల్సీ ఆర్.రమేష్ యాదవ్ అన్నారు. స్థానిక శ్రీరాములపేటలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.14లక్షల చెక్కులను రమేష్ యాదవ్ శనివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల వైద్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. లబ్ధిదారులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ప్రచారంలో నాగార్జునరెడ్డి, నాయకులు

పోరుమామిళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని, ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బు వేశారని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం గానుగపెంట పంచాయతీలోని ఎనుముల నాగాయపల్లెలో ఇంటింటికీ తిరుగుతూ మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఆయన వెంట సింగల్‌విండో అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు, పార్టీ నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య, బాబు, ఫణీంద్రారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న మేలు మరువలేం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయులు

కాశినాయన: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేలు మరువలేమని నరసాపురంలోని మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అన్నారు. శనివారం మోడల్ స్కూల్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 010 పద్దు ద్వారా జీతాలు వేసేందుకు జీఓ జారీ చేశారని తెలిపారు. పది సంవత్సరాలుగా మోడల్ స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయులకు ఈ జీఓ ఎంతో ఊరటనిచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌజన్య, వైస్ ప్రిన్సిపాల్ బాలిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

గోపవరం: మండలంలోని వల్లెరవారిపల్లె గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామికి పాల్గుణమాసం శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం నిర్వహించి భక్తుల దర్శనార్థం స్వామివారిని ప్రత్యేక అలంకరణలో ఉంచారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించుకున్నారు.

వేలం పాట వాయిదా

ప్రొద్దుటూరు: స్థానిక తాత్కాలిక దిన కూరగాయల మార్కెట్, వాహనాల పార్కింగ్‌కు 2024–25 రుసుం వసూలు చేసుకునేందుకు ఈ నెల 18న సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న బహిరంగ వేలాన్ని వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నియమావళి నేపథ్యంలో వేలాన్ని వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

వ్యర్థాలు రోడ్లపై వేస్తే చర్యలు

మైదుకూరు: వ్యాపారులు, తమ వ్యాపార సంస్థల్లోని వ్యర్థాలను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా హెచ్చరించారు. మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుదామని శనివారం ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. చెత్తా, వ్యర్థాలను, ఒక డబ్బా లేదా కుండీల్లో వేయాలని తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, స్ట్రాలు, స్పూన్లు, థర్మకోల్ మొదలగు వాటిని విక్రయించినా, వినియోగించినా భారీ జరిమానాలు విధిస్తామని తెలిపారు. వినియోగదారులు 120 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. బట్టతో చేసినవి, జూట్ సంచులు, బయో డిగ్రేడబుల్ సంచులను వినియోగించాలన్నారు.

నేతన్నను ఆదుకున్నది మా ప్రభుత్వమే

- వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా ఆదుకుంటున్నాం
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ఎమ్మెల్యే రాచమల్లు దంపతులకు స్వాగతం పలుకుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి

ప్రొద్దుటూరు: వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా చేనేత కార్మికులను ఆదుకున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 37వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ప్రాతినిథ్యం వహిస్తున్న వార్డులో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలి నుంచి చేనేతలు ఎక్కువగా టీడీపీని ఆదరించే వారని, ఆ ప్రభుత్వం వారికి ఏమి చేయలేదని విమర్శించారు. జగనన్న నేతన్నల సమస్యలను గుర్తించి వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా ఏటా రూ.24 వేలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. గతంలో ఈ వార్డులో తాగునీటి సమస్య ఎక్కువగా ఉండేదని, రూ.150 కోట్లతో అమృత్ నీటి పథకాన్ని పూర్తి చేసి తాగునీటిని అందిస్తున్నామన్నారు. మన బడి నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ జేష్టాది శారద, మాజీ కౌన్సిలర్లు రమణమ్మ, కాటం రామకృష్ణ, పాతకోట కృష్ణవేణి, మార్తల రామమునిరెడ్డి, శౌరి సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్లు అనిల్ కుమార్, పోసా వరలక్ష్మి, రావుకొల్లు అరుణ నాగేంద్ర, వరికూటి ఓబుళరెడ్డి, 36, 38, 40, 41వ వార్డుల ఇన్‌చార్జిలు కాకర్ల నాగేశ్వరరెడ్డి, పల్లా సురేష్, గంజికుంట ఆంజనేయులు, నాయకులు నాగభూషణం, బండారు సుబ్రహ్మణ్యం, వద్ది శ్రీను, నరసింహులు, దిలీప్, పుల్లగూర చౌడయ్య, పోలంకి వరదయ్య, వద్ది చిన్న ఓబులేసు, మున్సిపల్ వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా, ఎంపీపీ శేఖర్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ గోర్ల రామలక్ష్మి సుబ్బయ్య, సోములవారిపల్లె సర్పంచ్ మోపూరి ప్రశాంతి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకే ఓటేద్దాం

రాజుపాళెం: ఐదేళ్లలో ప్రతి ఇంటికి మేలు చేసిన జగనన్నకే ఓట్లు వేసి గెలిపిద్దామని రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. మండలంలోని కొర్రపాడు గ్రామంలో శనివారం సాయంత్రం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనబడి నాడు–నాడు కింద ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామని తెలిపారు. గ్రామ సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి పాలనను ఇంటి ముంగిటకే తెచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని కొనియాడారు. ధర్మం వైపే నిలబడి, ఎవరు మేలు చేసి ఉంటారో ఆ వ్యక్తికే ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, కాటిగారి ప్రతాప్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, పార్టీ కన్వీనర్ రాజారాంరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని కొర్రపాడు గ్రామంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వంలో అయితే మీకు మేలు జరిగిందో వారికే ఓటు వేయాలని సూచించారు. జగనన్న ప్రభుత్వంలో గ్రామాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందని, పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రంగారెడ్డి, మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

బద్వేలు అర్బన్: రాష్ట్రంలో కులం, మతం, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.సుందర్‌రామిరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులోని శివానగర్‌లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ఇప్పుడు అది చేస్తాం, ఇది చేస్తామంటూ మోసపూరిత హామీలు ఇస్తున్నారని, ఆయన మాటలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. సక్రమంగా సంక్షేమ పథకాలు అందాలంటే తిరిగి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, ఆయా వార్డుల కౌన్సిలర్లు వెంకటకృష్ణ, తోటనాగేశ్వర్‌రావు, రెడ్డెయ్య, మౌలాలి, షఫి, రజనీకాంత్, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, బూత్ కన్వీనర్లు మురళి, గోపయ్య పాల్గొన్నారు.

అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి

ప్రొద్దుటూరు: మున్సిపాలిటీల్లో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి తెలిపారు. శనివారం స్థానిక తన నివాసంలో ఆమె మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పట్టణ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.150 కోట్లతో అమృత్ పథకాన్ని పూర్తి తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. రూ.50 కోట్లతో కూరగాయల మార్కెట్, రూ.53 కోట్లతో పెన్నానదిపై హైలెవల్ బ్రిడ్జిని, రూ.5 కోట్లతో కొత్త బస్టాండ్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ.5 కోట్లతో మైదుకూరు రోడ్డును స్మార్ట్ స్ట్రీట్‌గా, రూ.5కోట్లతో మున్సిపల్ గాంధీ పార్కును అభివృద్ధి చేశామని చెప్పారు. రూ.125 కోట్లలో అన్ని వార్డుల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మించామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా 37వ వార్డులో సంక్షేమ పథకాల ద్వారా రూ.28 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరిందని, రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఆయిల్‌మిల్ ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేసిన ఎమ్మెల్యేను తిరిగి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ మార్తల రామమునిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు విపత్తు నిర్వహణపై శిక్షణ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

ప్రొద్దుటూరు కల్చరల్: లింగాపురంలోని రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో విద్యార్థులకు శ్రీసత్యసాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. విపత్తులో ప్రథమ చికిత్స, రోగి రక్షణా పద్ధతులు, అగ్నిమాపక జాగ్రత్తలు, ప్రకృతి వైపరీత్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రవిశంకర్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న పద్ధతులను విపత్కర పరిస్థితుల్లో ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్రబాబు, ప్రొద్దుటూరు అధ్యక్షుడు ఎం.రాజేశ్వరరావు, శిక్షణ శిబిరం నిర్వహణ అధికారి బి.వీరకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు



పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సభ నాయకులు

ప్రొద్దుటూరు: స్థానిక వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. మహాత్మాగాంధీ ఆశయాలు సత్యం, అహింస, హరిజనోద్ధరణ కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ సి.జయచంద్రారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైదుకూరులో..

మైదుకూరు: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శనివారం ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అమ్మవారిశాలలో ఆయన విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అక్కడి నుంచి అమరజీవి చిత్రపటంతో స్థానిక మార్కెట్ కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్, కార్యదర్శి సునీల్, కోశాధికారి ఎలిశెట్టి ప్రసాద్, ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బయ్య, పల్లె వెంకటేశ్వర్లు, శంకూరి రమణ పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మకాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు.

ఘన నివాళి

చాపాడు: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని గ్రంథాలయ అధికారి శివశంకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ సావిత్రమ్మ, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం వెంకటరమణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యసభ ఆధ్వర్యంలో..

ప్రొద్దుటూరుకల్చరల్: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శనివారం ఆర్యవైశ్యసభ ఆధ్వర్యంలో స్థానిక లైట్‌పాలెంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను అర్పించిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసభ కోశాధికారి మిట్టా శంకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టూటౌన్ సీఐగా అబ్దుల్ కరీం



ప్రొద్దుటూరు క్రైం: ప్రొద్దుటూరు టూటౌన్ సీఐగా జి.అబ్దుల్ కరీం శనివారం బాధ్యతలు చేపట్టారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఆయన శ్రీసత్యసాయి జిల్లాలో సీఐడీ విభాగంలో పనిచేస్తూ ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ ఇబ్రహీం ఇటీవల కడప టూటౌన్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా సీఐ అబ్దుల్ కరీం మాట్లాడుతూ టూటౌన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అందరూ సహకరించాలని కోరారు.

శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్‌గా నిరంజన్‌రెడ్డి



ప్రమాణ చేస్తున్న పాలక మండలి చైర్మన్, సభ్యులు

చాపాడు: మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ పాలక మండలి చైర్మన్‌గా ఎం.నిరంజన్‌రెడ్డి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ సభ్యులుగా నాగమణి, మహేశ్వరి, ఈశ్వరమ్మ, శేఖర్‌రెడ్డి, అనంతమ్మ, లక్ష్మీదేవి ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ అభివృద్ధికి, ఆస్తుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని నిరంజన్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శివప్రసాద్, రాజేంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

దంతాలు రక్షించుకోండి

బి.కోడూరు: దంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పోరుమామిళ్ల సామాజిక ఆరోగ్య కేంద్రం దంత వైద్యులు డాక్టర్ సబిత తెలిపారు. శనివారం మండలంలోని పాయలకుంట్ల సచివాలయం పరిధిలోని రామచంద్రాపురం ఎంపీపీ స్కూల్‌ను సందర్శించి 32 మంది విద్యార్థుల దంతాలను పరీక్షించగా 18 మందికి దంతాల సమస్య ఉన్నట్లు ఆమె గుర్తించారు. వారిని పోరుమామిళ్ల ఆసుపత్రికి పంపి తగిన చికిత్స చేస్తామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఓటింగ్ శాతం పెంచండి

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

పోరుమామిళ్ల: పట్టణంలో బూత్‌ల వారీగా ఇంటింటికి తిరిగి ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, నియోజకవర్గ బూతు కన్వీనర్ కల్లూరు రమణారెడ్డి పిలుపిచ్చారు. శనివారం పోరుమామిళ్ల పార్టీ కార్యాలయంలో జరిగిన సీసీయం, బూతు మేనేజర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల్లో కోర్ కమిటీ మెంబర్స్, బూతు మేనేజర్ల పాత్ర అత్యంత ప్రధానమన్నారు. పట్టణ ఓటర్లను బూతు వద్దకు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. పట్టణంలో 16 బూతులున్నాయని, అన్ని బూతుల్లో ఓట్ల శాతం పెరగాలన్నారు. ఎన్నికల నగారా మోగిందని, ఇప్పటి నుంచి బూతు మేనేజర్లు, కోర్ కమిటీ మెంబర్లు ఓటర్లను ఒకటికి పదిసార్లు కలవాలన్నారు. సమావేశంలో వైఎస్ ఎంపీపీ సీఎం బాషా, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ అల్లా, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం డీసీ గోవిందరెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. గానుగపెంటకు చెందిన గంధంశెట్టి లక్షుమ్మకు రూ. 6,500, రంగసముద్రం ఇండ్ల రామకృష్ణారెడ్డికి రూ. 24,000, పోరుమామిళ్లకు చెందిన మహబూబ్ బాషాకు రూ. 1,20,000, శ్రీనివాసాచారికి రూ. 24,000, గొడుగునూరు పీరయ్యకు రూ. 70,000, వీర రాజశేఖర్‌కు రూ. 30,000, వెంకటాపురం అడపాల నాగేశ్వరరావుకు రూ. 14,000, టేకూరు పేటకు చెందిన మానం రామ్మోహన్‌కు రూ. 50,000, కొర్రపాటిపల్లె కదుగు చెన్నయ్యకు రూ. 26,000 చెక్కులు అందజేశారు. బూతు మేనేజర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మినారాయణరెడ్డి, ఎంపీటీసీలు ఇస్మాక్, మహబూబ్‌పీరా, గురప్ప, ఉపసర్పంచ్ ప్రసాద్, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, యువనేత గిరిప్రణీత్‌రెడ్డి, రాళ్లపల్లె నరసింహులు, మస్తాన్ పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్న

వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు దేవసాని ఆదిత్యరెడ్డి



ప్రచారం చేస్తున్న ఆదిత్యరెడ్డి, గురుమోహన్

బద్వేలు అర్బన్: ప్రజా సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు దేవసాని ఆదిత్యరెడ్డి, కుడా చైర్మన్ సింగసాని గురుమోహన్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో గాంధీబొమ్మ సర్కిల్, అమ్మవారిశాలవీధి, దర్గావీధిలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ వైఎస్అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. నేడు జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి వలంటీర్ల ద్వారా నేరుగా ఇంటి వద్దకే పథకాలు అందుతున్నాయని తెలిపారు. విద్యా వైద్య రంగాలతో పాటు మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఆయా కార్పొరేషన్‌ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, అల్లాబకాష్, కేశవరెడ్డి, వైవీయూ పాలక మండలి సభ్యులు కె.సి. సుబ్బారావు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, వార్డుల కౌన్సిలర్లు, వార్డుల ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం



ఆర్ఓ చంద్రమోహన్

మైదుకూరు: మైదుకూరు నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేస్తామని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన సందర్భంగా ఆయన శనివారం సాయంత్రం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎలాంటి హింసకు, రీపోలింగ్‌కు తావు లేకుండా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

2,10,264 మంది ఓటర్లు

మైదుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎన్నికల పోలింగ్ రోజున 2,10,264 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని చంద్రమోహన్ తెలిపారు. మైదుకూరు మండలంలో 63,755, దువ్వూరు మండలంలో 40,543, చాపాడు మండలంలో 32,226, ఖాజీపేట మండలంలో 42,365, బ్రహ్మంగారిమఠం మండలంలో 31,375తో పాటు ఐదుగురు ట్రాన్స్ జెండర్‌తో కలిపి మొత్తం 2,10,264 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. 269 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని తెలిపారు.

ఫ్లెక్సీల తొలగింపు

ఎన్నికల కోడ్ నేపథ్యంలో శనివారం సాయంత్రం మైదుకూరులో ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఇళ్లపైన, గోడలపై ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు కట్టిన ఫ్లెక్సీలను, పార్టీ జెండాలను తొలగించారు.

అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



ప్రత్యేక అంకరణలో సీతా సమేత కోదండరామస్వామి

రాజుపాళెం: మండలంలోని అర్కటవేముల గ్రామ ఎస్సీ కాలనీలో శనివారం వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. దాతలు, టీటీడీ శ్రీవాణి ట్రస్టు నిధులతో నిర్మించిన ఈ ఆలయంలో సీతా సమేత కోదండరామలక్ష్మణ, ఆంజనేయస్వాముల విగ్రహాలను, ధ్వజ స్తంభాన్ని వేదపండితులు ప్రతిష్ఠించారు. అనంతరం సీతా సమేత కోదండరామస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ప్రథమ స్థానంలో నిలిచిన గుంటూరు ఎద్దు

కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆరుపండ్ల వృషభరాజములకు రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 19 జతల ఎద్దు పాల్గొన్నాయి. మొదటి స్థానంలో గుంటూరు జిల్లా కొండపాటూరు కాకా బుల్స్ నిలిచి రూ.50 వేలు బహుమతి గెలుచుకున్నాయి. రెండో స్థానంలో రుద్రవరంకు చెందిన గోపాల్ గౌడ్ ఎద్దు రూ.40వేలు, మూడో స్థానంలో నంద్యాల జిల్లా మల్లెల గ్రామం షేక్ మహిమున్న ఎద్దు రూ.30 వేలు, నాలుగు స్థానంలో నంద్యాల జిల్లా అప్పనపల్లె ఎద్దు రూ.25 వేలు, 5వ స్థానంలో వైఎస్సార్ జిల్లా దాసరిపల్లె సుదర్శన్ ఎద్దు రూ.20వేలు, 6వ స్థానంలో వైఎస్సార్ జిల్లా లింగాపురం ఎద్దు రూ.15 వేలు బహుమతులు గెలుచుకున్నాయి.

సచివాలయాల వ్యవస్థతోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు: సచివాలయాల వ్యవస్థతోనే గ్రామాల్లో సంక్షేమం, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం దువ్వూరులో రూ.67.54 లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం పాలన చేస్తున్నారని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. సీఎం జగన్ అవినీతి రహితపాలనను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసి పేదల తలరాతను మార్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా రైతు సంక్షేమానికి కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు.

మెరుగైన పాలన

సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లోనే గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను నిర్మించి నాణ్యమైన పాలన అందిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ప్రభుత్వం రూ.కోటితో ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పేదలకు సంక్షేమం అందాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ జయచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కానాల ఓబుళరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ శంకర్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చిరాకి బాషా, మాజీ ఎంపీపీ ఇరగంరెడ్డి గోపాల్‌రెడ్డి, జెర్రి నడిపి ఓబయ్య, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, వైస్ ఎంపీపీ రహమతున్నీసా, ఎంపీటీసీ జేష్టాది రఘు, సర్పంచ్ చెంద్రాయుడు, ఉపసర్పంచ్ మురళి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోగటం వీరారెడ్డి, సంగన హరినాథరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఓబుళరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ మల్లేశ్వర్‌రెడ్డి, ఏఈ సుబ్రహ్మం, పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఖాజీపేట: పత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయ విగ్రహ ప్రతిష్ఠమహోత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది. 16వ తేదీన ధ్వజస్తంభ ప్రతిష్ఠ జరిగింది. మూడు రోజులుగా గ్రామంలో కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో విగ్రహప్రతిష్ఠలో పాల్గొని పూజలు నిర్వహించారు. పత్తూరు గ్రామంలో సీతారాముల విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పాల్గొన్నారు. సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.